https://epaper.agranetha.com

RNI NO : TELTEL/2015/66279



# అగ్రనేత

తెలుగు దినపత్రిక

Telugu Daily

ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ ఎడిటర్ : ఉప్పగల్ల సంతోష్ కుమార్ సంపుటి : 09 సంచిక : 175 జీలు : 4 వెల: రూ : 2 శనివారం, 31 ఆగస్టు 2024

## న్యాయవ్యవస్థపై అత్యంత

# విశ్వాసం ఉంది



హైదరాబాద్, అగ్రనేత న్యూస్ : భారత న్యాయవ్యవస్థపై తనకు అత్యంత విశ్వాసం ఉన్నదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజ్యాంగం, దాని విలువలను విశ్వసించే తాను న్యాయవ్యవస్థను అత్యున్నతమైనదిగా భావిస్తూనే ఉంటానని చెప్పారు. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మంజూరైన బెయిల్‌కు సంబంధించి సీఎం చేసిన అడ్డగోలు వ్యాఖ్యలను సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసిన విషయం తెలిసిందే. దీనిపై ఎక్స్‌వేదికగా స్పందించిన సీఎం రేవంత్.. 'నా వ్యాఖ్యలు న్యాయవ్యవస్థను ప్రశ్నిస్తున్నట్టుగా కొందరు ఆపాదించారు. ప్రత్రికల్లో వచ్చిన వార్తలపై బేషరతుగా విచారం వ్యక్తం చేస్తున్నా. న్యాయవ్యవస్థ, దాని స్వతంత్రత పట్ల నాకు అపార గౌరవం, విశ్వాసం ఉన్నాయి. రాజ్యాంగం, దాని విలువలను విశ్వసించే నేను.. ఎప్పటికీ న్యాయవ్యవస్థను అత్యున్నతమైనదిగా భావిస్తూనే ఉంటా' అని ట్వీట్ చేశారు.

## బంగాళాఖాతంలో అల్పపీడనం..

## రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు..!



హైదరాబాద్ : పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం ఏర్పడింది. శనివారం వాయుగుండంగా మారే అవకాశం ఉంది. దీని ప్రభావంతో దక్షిణ ఒడిశాతో పాటు తెలంగాణలో ఓ మోస్తారు నుంచి భారీ వర్షాలు, ఒకట్రెండు చోట్ల అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తీరం వెంబడి బలమైన గాలులు వీచనున్నాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలో శని, ఆదివారాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. శనివారం ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని స్పష్టం చేసింది. అలాగే నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. మ-రోవైపు రాష్ట్రానికి వర్షసూచన నేపథ్యంలో జీహెచ్ఎంసీ అధికారులు అప్రమత్తమయ్యారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రోడ్లపై నీళ్ల నిలవకుండా ఎప్పటికప్పుడు క్లియర్ చేస్తూ ఉండాలని గ్రేటర్ సిబ్బందిని జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు ఆదేశించారు.

## మీడియాలో నాణ్యతా

## ప్రమాణాలను కాపాడడమే లక్ష్యం.



టీవీ న్యూస్ ఛానళ్ల పరిశ్రమల విభాగం న్యూస్ బ్రాడ్‌కాస్టర్స్ ఫెడరేషన్ (%చీదీఖీ%), ఇండియన్ బ్రాడ్‌కాస్ట్ న్యూస్ మీడియా ప్రతినిధుల బృందం భారత ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమైంది. ఇండస్ట్రీలోని సమస్యలను ప్రధాని మోదీని కలుసుకుని వివరించింది. వార్తా ప్రసార పరిశ్రమ, డిజిటల్ విప్లవ యుగంలో ఎదుర్కొన్న అడ్డంకులు, సమస్యలు, సవాళ్ల గురించి ప్రతినిధుల బృందం ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లింది. న్యూఢిల్లీలోని 7 లోక్ కళ్యాణ్ మార్గ్‌లోని ప్రధానమంత్రి నివాసంలో గురువారం(ఆగస్ట్29) జరిగిన ఈ సమావేశానికి కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కూడా హాజరయ్యారు. గంటపాటు జరిగిన ఈ సమావేశంలో, భారతదేశంలో ప్రసార వార్తల పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలు, అవకాశాలపై ప్రధాన మంత్రికి వివరించారు. అర్నాబ్ గోస్వామి నేతృత్వంలోని పాన్-ఇండియా ప్రతినిధి బృందంలో అత్యంత ప్రముఖ ప్రాంతీయ , జాతీయ ప్రసార వార్తా సంస్థల ప్రతినిధులు ఉన్నారు. టీవీ న్యూస్

ఛానళ్ల పరిశ్రమల విభాగం న్యూస్ బ్రాడ్‌కాస్టర్స్ ఫెడరేషన్ , ఇండియన్ బ్రాడ్‌కాస్ట్ న్యూస్ మీడియా ప్రతినిధుల బృందం భారత ప్రధాని నరేంద్ర మో-దీతో సమావేశమైంది. ఇండస్ట్రీలోని సమస్యలను ప్రధాని మోదీని కలుసుకుని వివరించింది. వార్తా ప్రసార పరిశ్రమ, డిజిటల్ విప్లవ యుగంలో ఎదుర్కొన్న అడ్డంకులు, సమస్యలు, సవాళ్ల గురించి ప్రతినిధుల బృందం ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లింది. న్యూఢిల్లీలోని 7 లోక్ కళ్యాణ్ మా-ర్గ్‌లోని ప్రధానమంత్రి నివాసంలో గురువారం(ఆగస్ట్29) జరిగిన ఈ సమావేశానికి కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కూడా హాజరయ్యారు. గంటపాటు జరిగిన ఈ సమావేశంలో, భారతదేశంలో ప్రసార వార్తల పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలు, అవకాశాలపై ప్రధాన మంత్రికి వివరించారు. అర్నాబ్ గోస్వామి నేతృత్వంలోని పాన్-ఇండియా ప్రతినిధి బృందంలో అత్యంత ప్రముఖ ప్రాంతీయ , జాతీయ ప్రసార వార్తా సంస్థల ప్రతినిధులు ఉన్నారు.

## విజయవాడ, విశాఖలో

# మెట్రోరైల్ ప్రాజెక్టులు




అగ్రనేత న్యూస్ : పాలనలో తనదైన మార్క్ చూపిస్తూ దూసుకుపోతున్నారు ఏపీ సీఎం చంద్రబాబు. అందులో భాగంగా 2014-19 హయాంలో తమ పాలనలో ప్రారంభించి ఆ తర్వాత నిలిచిపోయిన పనులు, ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టిపెట్టారు. ఈ క్రమంలోనే ఏపీలో ఆగిపోయిన మెట్రో ప్రాజెక్టును మళ్లీ వెలుగులోకి తెచ్చారు. ఇప్పటికే మెట్రో కార్పొరేషన్ ఎండీగా అప్పటి రామకృష్ణారెడ్డినే మళ్లీ నియమించారు. తాజాగా సీఆర్డీఏ అధికారులతో సమీక్ష నిర్వహించిన చంద్రబాబు%ౖ% మెట్రో రైలు ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. పండిట్ నెహ్రూ బస్టాండ్ %-% గన్నవరం ఎయిర్ పోర్టు విజయవాడలోని పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి గన్నవరం ఎయిర్ పోర్టు వరకు మొదటి దశలో మెట్రో పనులు చేపట్టేందుకు ప్రస్తుతం ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. రెండో దశలో అమరావతిలో మెట్రో పనులు చేపట్టాలని భావిస్తోంది. ఫేజ్-1 కోసం రూ.11వేల కోట్లు, ఫేజ్-2 కోసం రూ.14వేల కోట్లు అవసరమవుతాయని మంత్రి నారాయణ వివరించారు. విశాఖ మెట్రో ఫేజ్-1 కొమ్మాది జంక్షన్ నుంచి స్టీల్ ప్లాంట్ వరకు, ఫేజ్-2 కొమ్మాది జంక్షన్ నుంచి భోగాపురం విమానాశ్రయం వరకు మెట్రో పనులు చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. మొదటి దశ 46.23 కిలోమీటర్లకు రూ. 11,400 కోట్లు, రెండో దశకు రూ.5,700 కోట్లు వ్యయం అవుతుందని మంత్రి నారాయణ తెలిపారు. ఈ మెట్రో ప్రాజెక్టులకు సంబంధించిన మొదటి దశకు అయ్యే ఖర్చును తర్వరలోనే కేంద్రానికి పంపనున్నారు. మొత్తంగా%ౖ% విశాఖ, విజయవాడ నగరాల్లో మెట్రోను పరుగులు పెట్టించాలన్న లక్ష్యంతో ముందుకెళ్తున్న ఏపీ ప్రభుత్వం%ౖ% త్వరలోనే ప్రాజెక్టు తిరిగి పట్టాలెక్కనుంది.

## గ్రూప్-1 మెయిన్స్ వాయిదా వేయండి..

## టీజీపీఎస్సీని ఆశ్రయించిన అభ్యర్థులు




హైదరాబాద్ : గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షలను అక్టోబర్ 21వ తేదీ నుంచి నిర్వహించేందుకు టీజీపీఎస్సీ ఏర్పాట్లలో నిమగ్నమైంది. ఈ నేపథ్యంలో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను వాయిదా వేయాలంటూ టీజీపీఎస్సీని గ్రూప్స్ అభ్యర్థులు ఆశ్రయించారు. ఈ మేరకు టీజీపీఎస్సీ అధికారులకు అభ్యర్థులు లేఖ అందజేశారు. పలు అంశాల మీద అభ్యర్థులు హైకోర్టుకు వెళ్లిన నేపథ్యంలో స్పష్టత వచ్చే వరకు వేచి చూడాలని కోరారు. గ్రూప్-1 పిలిమినరీ పరీక్ష కీలో దొర్లిన తప్పులపై పలువురు అభ్యర్థులు న్యాయస్థానాలను ఆశ్రయించారని లేఖలో గుర్తుచేశారు. ప్రస్తుతం విచారణలో ఉన్న ఆ కేసులన్నింటినీ మెయిన్స్ పరీక్ష నాటికి పరిష్కరించాలని, లేనిపక్షంలో గ్రూప్-1 మెయిన్ పరీక్షను వాయిదా వేయాలని విజ్ఞప్తిచేశారు. టీజీపీఎస్సీ చైర్మన్‌కు వినతిపత్రం సమర్పించినవారిలో గ్రూప్-1 అభ్యర్థులు చంద్రమౌళి, వినోద్‌కుమార్, కిరణ్, సంపత్ తదితరులు ఉన్నారు.

# జీవో నెంబర్ 33 ను పునః పరిశీలించి చిరు వ్యాపారాలు చేసుకునే అవకాశం కల్పించాలి







– ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన ఉప్పల్ భగాయత్ అసోసియేషన్ ప్రతినిధులు


ఉప్పల్, ఆగస్టు 30 (అగ్రనేత ): ఉప్పల్ భగాయత్ హెచ్ఎండిఏ లే అవుట్ లో పలు చిన్న చిన్న వ్యాపారస్తుల తాత్కాలిక నిర్మాణాలను కూల్చివేస్తున్న సందర్భంగా ప్రభుత్వ నిబంధన జీవో నెంబర్ 33 ప్రకారం కూల్చివేతలపై పునః పరిశీలించాలని జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ను కలిసిన ఉప్పల్ భగాయత్ అసోసియేషన్ సభ్యులు కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు ఉప్పల్ భగయత్ లో హెచ్ఎండిఏ రైతుల దగ్గర నుంచి పొలాలు సేకరించి లేఔట్ గా అభివృద్ధి చేసి రైతులకు కొన్ని ప్లాట్లు కేటాయించడం జరిగిందన్నారు. వారికి ఆ ప్లాట్ లలో ఇప్పుడే శాశ్వత నిర్మాణాలు చేసుకోవడం కుదరకపోవడంతో కొంతమంది జీవనోపాధి కోసం ఆ ప్లాట్ లలో తాత్కాలిక నిర్మాణాలు చేపట్టి వాటిలో బేకరీ, స్వీట్ హౌస్, రెస్టారెంట్, హొటల్స్, లాంటి చిన్నచిన్న వ్యాపారాలు చేసుకోవడం జరుగుతుందని వెల్లడించారు. ఇలా జరుగుతున్న సందర్భంలో ఈ మధ్య జిహెచ్ఎంసి వారు చిన్నచిన్న వ్యాపారస్తుల తాత్కాలిక నిర్మాణాలను (షెడ్లను) కూలగొట్టడం జరుగుతుంది.కావున జీవో నెంబర్ 33 ప్రకారం గృహ నిర్మాణ స్థలాల్లో తాత్కాలిక నిర్మాణాలు చేసుకుని చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే అవకాశం కల్పించాలని దీనిపై పున:పరిశీలించాలని జెడ్ సి ని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కన్వీనర్ మేకల మధుసూదన్ రెడ్డి , ఒక్కంటి శ్రీనివాసరావు, బంగ్లా శ్రీనివాస్ రెడ్డి, గుమ్మిడేల్లి శ్రీనివాస్, బుసిరెడ్డి కృష్ణారెడ్డి, గుమ్మిడేల్లి వెంకటేష్, అజయ్, నరేంద్ర చౌదరి, తదితరులు పాల్గొన్నారు.


# మల్లాపూర్ గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్ గా కేశవరం ఆంజనేయులు



మల్లాపూర్, ఆగస్టు 30( అగ్రనేత ): మల్లాపూర్ గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్ గా మాజీ కౌన్సిలర్ కేశవరం ఆంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కో కన్వీనర్లుగా రవి, గంగాధర్, క్రాంతికుమార్ లు నియమితులయ్యారు. నూతన కన్వీనర్ గా ఎన్నికైన కేశవరం ఆంజనేయులు మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అవసరమైన కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. మండపాల వద్ద భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేస్తామని వివరించారు. అలాగే ప్రభుత్వం బోనాల పండుగకు గుడి నిర్వాహకులకు ఇస్తున్న ఆర్థిక సహాయం మాదిరిగానే కాలనీలలో ఏర్పాటు చేసే గణపతి మండపాల నిర్వాణ ఖర్చులకోసం రూ.10116 ల ఆర్థిక సహాయం అందజేసే విధంగా చర్యలు చేపడితే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. కాలనీలలో అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన గణపతి మండపాలకు మాత్రమే ప్రభుత్వం ఆర్థిక సహా–యం అందజేయాలని విజ్ఞప్తి చేశారు. గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసులు సూచించే నియమ నిబంధనలు పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ పునః ప్రతిష్ఠ మహోత్సవం: ప్రత్యేక పూజలు చేసిన మందుముల పరమేశ్వర్ రెడ్డి








ఉప్పల్, ఆగస్టు 30( అగ్రనేత ):ఉప్పల్ – హబ్సిగూడ మార్గంలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ పునః ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా జరిగింది. శుక్రవారం జరిగిన ఆలయ పునః ప్రతిష్ట కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఈఓ భాగ్యలక్ష్మి ,దేవాలయ ధర్మకర్తలు ,చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి ,బజారు జగన్నాథ్ గౌడ్ , జనం పల్లి వెంకటేశ్వర్ రెడ్డి ,లింగంపల్లి రామకృష్ణ ,ఈగ ఆంజనేయులు ,సల్ల ప్రభాకర్ రెడ్డి ,ఆకారపు అరుణ్ ,గరిక సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ శ్రీ రామచంద్ర స్వామి దేవస్థానంలో ఘనంగా సీతారాముల కళ్యాణం






ఉప్పల్, ఆగస్టు 30 ( అగ్రనేత ): శ్రావణ మాసం ఆఖరి శుక్రవారం సందర్భంగా ఉప్పల్లోని శ్రీ రామచంద్ర స్వామి దేవస్థానంలో శ్రీ సీతారాముల కళ్యాణం కన్నుల పండుగ జరిగింది. పునర్వసు నక్షత్రం, శ్రావణ మాసం ఆఖరి శుక్రవారం శ్రీ రామ జన్మ నక్షత్రం సందర్భంగా శ్రీ రామచంద్ర స్వామి దేవస్థానం లో స్వామి వారికి ఉదయం 7 గంటలకు అష్టోత్తర శత కలశాభిశేకం అనంతరం శ్రీ సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో పెద్ద ఎత్తున భక్తులు, మహిళలు పాల్గొన్నారు. మధ్యాహ్నం మహా మంగళహారతి, అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ప్రతినిధులు ఎం కృష్ణ శర్మ, ఎం.వి.శర్మ, అక్షయ్ శర్మ ల ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, స్వామి వారి అనుగ్రహాన్ని పొందారు.

# అంగరంగ వైభవంగా శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ పునః ప్రతిష్ఠ మహోత్సవం:ప్రత్యేక పూజలు చేసిన స్పీకర్ గడ్డం ప్రసాద్





ఉప్పల్, ఆగస్టు 30( అగ్రనేత ): చిలుకా నగర్ డివిజన్ పరిధిలోని



ఎన్.జి.ఆర్.ఐ గేట్– 2 వద్ద గల శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ పునః ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది.శుక్రవారం జరిగిన ఆలయ పునః ప్రతిష్ట కార్యక్రమానికి రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్టాండింగ్ కమిటీ మెంబర్ కార్పొరేటర్ బన్నాల గీతా , కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి లు పాల్గొని విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్, శాసనసభ్యులు బండారు లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ గీతా లను దేవాలయ ప్రధాన అర్చకులు గంభీపురం రవీంద్ర శర్మ, ఆలయ సిబ్బంది పూర్ణకుంభ తో తాళ మేళాలతో స్వాగతం పలికారు.అనంతరం స్పీకర్ ఆలయ ముఖ ద్వారం ముందు గుమ్మడికాయ కొట్టి ఆలయ ప్రవేశం చేశారు. స్పీకర్ ప్రత్యేక పూజలో పాల్గొని సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని అనంతరం ఆలయ పండితులు స్పీకర్ కు ఆశీర్వచనం చేయడం జరిగింది. కార్యక్రమంలో ఎండోమెంట్ రీజనల్ జాయింట్ కమిషనర్ రామకృష్ణ, అసిస్టెంట్ కమిషనర్ టి శేఖర్, ఇన్స్పెక్టర్ ప్రణీత్ కుమార్, డోనర్ సంతోష్ నంద, ఈ.వో. భాగ్యలక్ష్మి, జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్, ఆలయ ట్రస్టీలు వై లక్ష్మీనారాయణ కే నాగయ్య కే నరసింహ ఎం అంజయ్య , ట్రస్ట్ బోర్డు మెంబర్లు,వివిధ పార్టీల నాయకులు, బిఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎద్దుల కొండల రెడ్డి, కోకొండ జగన్ ముద్దం శ్రీనివాస్ యాదవ్, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా పిట్టల నరేష్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు





-శుభాకాంక్షలు తెలియజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి- మేడ్చెల్ పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి



**చిలుకా నగర్, ఆగస్టు 30 ( అగ్రనేత ):**చిల్కానగర్ డివిజన్ తెలంగాణ ఉద్యమకారుడు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పిట్టల నరేష్ ముదిరాజ్ పుట్టినరోజు వేడుకలను చిల్కానగర్ డివిజన్ పార్టీ నాయకులు కార్యకర్తలు మధ్య ఘనంగా నిర్వహించారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి లు విచ్చేసి పిట్టల నరేష్ ముదిరాజ్ కి కేక్ కట్ చేసి ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అంబటి జగదీష్ ముదిరాజ్, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, పల్లె నర్సింగ్ రావ్, జల్లి మోహన్, ఈరెల్లి రవీందర్ రెడ్డి కొంపల్లి రవీందర్ ముదిరాజ్ ఏదుళ్ల కొండల్ రెడ్డి, గుడి మధుసూదన్ రెడ్డి,, చేర్యాల శ్రీనివాస్, మాస శేఖర్, పల్లె రాజ్ కుమార్,కొక్కొండ జగన్,వేముల పరమేష్, పాపిరెడ్డి, ఉమేష్ సింగ్, కొండా బాలేందర్, కల్వల సంతోష్ ముదిరాజ్, గంధమల్ల బాలరాజు, పాలమాకుల సురేష్, సీతరాజు యాదవ్, జిల్లాల ప్రవీణ్, చింటూ, బొబ్బాల నవీన్ రెడ్డి, పత్తిపాక శంకర్ చారీ, తదితరులు పాల్గొన్నారు.

# చిల్కానగర్ డివిజన్లోని శివాలయం పునర్నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం





చిలుకా నగర్, ఆగస్టు 30 (అగ్రనేత ):చిల్కానగర్ డివిజన్లోని శివాలయం పునర్నిర్మాణ శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, ఎంపీ కంటెస్టెడ్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి , స్థానిక కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముందు ముదిరాజ్ ,మాజీ చైర్మన్ శివారెడ్డి, చిలుకానగర్ డివిజన్లోని పుర ప్రముఖులు విచ్చేసి ఆలయ కమిటీ చైర్మన్ దాసరి కృష్ణ వారి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వినాయక చవితి వేడుకలు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్, ఆగస్టు 30 ( అగ్రనేత ): కాప్రా మునిపల్ కార్యాలయంలో సర్కిల్ డీసీ జగన్ గారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన వినాయక చవితి, నిమర్జన ఏర్పాట్ల పై వివిధ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి వేడుకలు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరు సంతోషంగా



జరుగుకోవాలని అన్ని శాఖల అధికారులు అన్ని ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి అని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ ఏసిపి మహేష్ , ఈ ఈ.హరిలాల్ , సీఐ అంజయ్య , డీజీఎం



సతీష్ , మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి , హెచ్ బి కాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్ , బి ఆర్ ఎస్ పార్టీ గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్ వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.



# నేటితో ముగియనున్న ఇంటర్ అడ్మిషన్లు



- టిసి ల కోసం విద్యార్థులను ఇబ్బంది పెడితే ఊరుకునేది లేదు
-యుఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు సిద్ధల నాగరాజు

ఆర్మూర్ ఆగస్టు 30 అగ్రనేత ప్రతినిధి లిక్కి శ్రావణ్ : నేటితో ఇంటర్ అడ్మిషన్ ముగుస్తున్నాయని టిసి ల కోసం విద్యార్థులను ఇబ్బంది పెడితే ఊరుకునేది లేదనీ యుఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు సిద్ధల నాగరాజు డిమాండ్ చేయడం జరిగింది. అనంతరం నాగరాజు మాట్లాడుతూ... నేటితో ఇంటర్ అడ్మిషన్ ముగుస్తున్న సందర్భంగా జిల్లా వ్యాప్తంగా కొన్ని ఇంటర్ కళాశాల మేనేజ్మెంట్స్ విద్యార్థుల నేమ్ నీ ఆన్లైన్లో డిలీట్ చేయకుండా ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ టిసి లు ఇవ్వకుండా టిసి కావాలంటే 3000. నుంచి 5000 వరకు డబ్బులు అడుగుతూ విద్యార్థులని వారి తల్లిదండ్రులని ఇబ్బందులకు గురి చేయడం జరుగుతుందన్నారు విద్యార్థులకు నచ్చిన కళాశాలలోనే. చదువుకుంటారని విద్యార్థులను బలవంతానికి గురి చేస్తే యుఎస్ఎఫ్ఐ గా కళాశాలల ఎదుట ఉద్యమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ యొక్క సమస్యపై జిల్లా డిఐఈఓ స్పందించాలని విద్యార్థుల నుండి అక్రమ డబ్బులు వసూలు చేస్తున్న కళాశాలల పై చర్యలు తీసుకోవాలని ఆయన డిఐఈఓ కి తెలియజేశారు

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-గోవింద్ పెట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ మానస**

ఆర్మూర్ ఆగస్టు 30 అగ్రనేత ప్రతినిధి లిక్కి శ్రావణ్ :ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి, పెర్కిట్ ఆరోగ్య ఉప కేంద్రాలలో శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించడం జరిగింది సీజనల్ వ్యాధుల పట్ల ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని గోవింద్ పెట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ మానస పరిశీలించారు ఈ సందర్భంగా వైద్యాధికారిణి డాక్టర్ మానస మాట్లాడుతూ వర్షాలు అధికంగా కురుస్తున్నందున సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని.. ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలన్నారు. ఇంటి పరిసరాలలో కొబ్బరి చిప్పలు, ప్లాస్టిక్ డబ్బాలు, పాత కుండలు, పనికిరాని వస్తువులను ఉంచుకోరాదని.. దానిలో వర్షపు నీరు పడి దోమల లార్వా వృద్ధి చెంది డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా, ఫైలేరియా వంటి వ్యాధులు ప్రభలుతాయని



అన్నారు. దోమ పుట్టుక గురించి, దోమల వల్ల వచ్చే వ్యాధుల గురించి దోమల నివారణ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు జక్కుల మోహన్, శ్యామల, ఎస్తేరు రాణి, గణేష్,అరుణ కవిత ఆశా కార్యకర్తలు శిరీష, సుభద్ర మమత నవ్య అరుణ రమ తదితరులు పాల్గొన్నారు

# డి.ఎస్.పి.ని మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి నాయకులు




గూడూరు, అగ్రనేత : గూడూరు డి.ఎస్.పి గా భాద్యతలు స్వీకరించిన వివి రమణ కుమార్ ను గూడూరు అర్బన్ మండల బిజెపి అధ్యక్షులు బాలకృష్ణ నాయుడు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు మర్యాదపూర్వకముగా కలిసి బొకేలు, పూలమాల అందించి దుశ్శాలువాలతో సత్కరించారు.అనంతరం బిజెపి యువ నాయకులు కే దయాకర్, ప్రధాన కార్యదర్శి గుంజి శ్రీనివాసరావు, నగర ఉపాధ్యక్షులు... ఐ సురేష్ బాబు, గ్రానైట్ ప్రభాకర్ రావు, మధిర సునీల్ కుమార్, పట్టణ ఓబిసి అధ్యక్షులు కటకాల సురేష్, ఉపాధ్యక్షులు రావుల శ్రీనివాస గౌడ్, ఓబీసీ ప్రధాన కార్యదర్శి శివ, దాసరి ఆనంద్, పట్టణ యువమోర్చా అట్ల దిలీప్ కుమార్ లు డీఎస్పీని కలిసి శుభాభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పీకి గూడూరు డివిజన్లోని ప్రజా సమస్యలపై స్పందించి పరిష్కరించాలని వినతిపత్రం అందించారు.

# దుర్గ్గా భవాని దేవాలయ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్.



సంగారెడ్డి అగ్రనేత న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి జిల్లా కంది మండలం కౌలంపేట గ్రామంలోని దుర్గ భవాని దేవాలయ సప్తమ వార్షికోత్సవ వేడుకల్లో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ శుక్రవారం పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేశారు. దుర్గ భవాని దేవాలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తారని హామీ ఇచ్చారు. అనంతరం అమ్మవారి కళ్యాణోత్సవ కార్యక్రమాన్ని జరిపించారు. సంగారెడ్డి నియోజకవర్గం లో ఆలయాలను అభివృద్ధి చేయడానికి తనవంతు కృషి చేస్తానని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తెలిపారు. ప్రతి ఒక్క ఆలయానికి నాయొక్క వంతు కృషి సహకారం అందిస్తానీ ఆలయాలని ఒక దాటిపోయి ఉండి ప్రత్యేక పూజలతో రోజు నిత్య పూజలు చేయాలని నా యొక్క కోరిక అని ఆయన తెలిపారు. అలాగే రోజు ప్రజల మధ్యలో ఉండి ప్రజల కష్టసుఖాలను తెలుసుకొని ప్రజల మేలుకోరం పనిచేస్తున్నానని ఆయన తెలిపారు.

# ఘనంగా శ్రీ చిలుకేశ్వర స్వామి దేవాలయం పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన





**-పాల్గొన్న ఎం.పీ. ఈటల రాజేందర్, ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి, మాజీ చైర్మన్ మేకల శివారెడ్డి**

చిలుకానగర్, ఆగస్టు 30( అగ్రనేత ): చిల్కానగర్ చిలుకేశ్వర అంజనేయు స్వామి దేవాలయంలో ఆలయ పునర్నిర్మాణం కోసం శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమం ఆలయ కమిటీ అధ్యక్షులు దాసరి కృష్ణ, ప్రధాన కార్యదర్శి గోనె శ్రీకాంత్ ఆధ్వర్యంలో వేద పండితుల సమక్షంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ , ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి , ఉప్పల్ మాజీ చైర్మన్ మేకల శివారెడ్డి , బిఆర్ఎస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ గీతా ప్రవీణ్ పాల్గొని శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శంభు ప్రసాద్, బూరుగుల రమేష్ గౌడ్, జల్లి మెహన్, దేవసాని బాలచందర్, అంబటి జగదీష్, ఆర్. బలరాం, ఆడెపు అంజయ్య, శామీర్ పేట చంద్రయ్య, పాల్వంచ విఠల్, బోద విద్యసాగర్, పైడిపాల గౌరయ్య, దాసరి సిద్ధయ్య, గోపాల్ రెడ్డి, పొట్లూరి నర్సింహ్మా, పారెల్లి సాగర్, సంఘీ స్వామి యాదవ్, కొంపల్లి రవీందర్, ఈరెల్లి రవీందర్ రెడ్డి, పల్లె నర్సింగ్ రావు, కావాలి నర్సింహ్మా, వీరారెడ్డి, పలుగుల యాదగిరి, జిన్నా లక్ష్మీనారాయణ, మేఘ రెడ్డి, గూడ శ్రీశైలం, బండారి శంకర్, కొంపల్లి రాజు, మాస శేఖర్, గుడి మధుసూదన్ రెడ్డి, పిట్లల నరేష్, బూరుగుల వేణ్ గౌడ్,



వాసు, రాంచందర్, పారుపాటి రాంరెడ్డి, రాంచందర్ రెడ్డి, పోనబోయిన సుధాకర్, డాక్టర్ అశోక్, అశోక్ చారి, చేర్యాల శ్రీనివాస్, వాసు, మల్లేష్, వేముల పరమేశ్, ఎక్కలదేవి నర్సింహ్మలు, ఎన్.మహేందర్, ఉమేష్ సింగ్, దండు అంజయ్య, యాదగిరి, పెరుమాళ్ శివ కుమార్, కృష్ణ రెడ్డి, రేషం మనోజ్ పోలోజు శ్రీనివాస్ చారి, శ్రీకాంత్ చారి మరియు భక్తులు, అలయ కమిటీ సభ్యులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# క్షత్రియ ఇంజనీరింగ్ కాలేజీలో పండిత్ వినీత పవన్ కి ఘనంగా సన్మానం

ఆర్మూర్ ఆగస్టు 30 అగ్రనేత ప్రతినిధి లిక్కీ శ్రావణ్: ఆర్మూర్ పట్టణం లోని క్షత్రియ ఇంజనీరింగ్ కాలేజీలో ఇటీవలే డాక్టరేట్ అవార్డు అందుకున్న ఆర్మూరు మాజీ మున్సిపల్ చైర్మన్ పండిత్ వినీత పవన్ ని కళాశాల చైర్మన్ అల్జాపూర్ శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. పండిత్ వినీత పవన్ ఎంతో కష్టపడి రాజకీయ రంగంలో ఉండి , బ్రెస్ట్ క్యాన్సర్ చికిత్స పొందుతూ కూడా తన పట్టుదలను సడలించకుండా ఇటీవలనే విజ్ఞాన్ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఆమె ఆర్మూరు మున్సిపల్ చైర్మన్ కాక ముందు నుండే క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తూ విజ్ఞాన్ విశ్వవిద్యాలయంలో పీహెచ్డీకి రిజిస్టర్ చేసుకున్నారు. వ్యక్తిగత రాజకీయ జీవితం లో ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనప్పటికీ తన పట్టుదలను సడలించకుండా తన రీసెర్చ్ గైడ్ మరియు కుటుంబ సహకారంతో పిహెచ్డి పూర్తి చేశారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ అల్జాపూర్ శ్రీనివాస్ మాట్లాడుతూ పీహెచ్డీ అవార్డ్ కావడం అంత సులువైన విషయం కాదని, ఎన్నో ప్రయాసలకోర్చి, కష్టపడి ఎంతో మేధోమధనం చేసిన తర్వాత గాని పిహెచ్డి ప్రధానం కాదని, అనేకమంది పిహెచ్డి పూర్తి చేయకుండా మధ్యలో వదిలేస్తారని, అలాంటిది వినీత పవన్ కష్టపడి తమ కుటుంబాల్లోనే మొదటిసారిగా డాక్టరేట్ అవార్డును పొందారని, ఇది తమకెంతో గర్వకారణం అని అన్నారు. ప్రతి టీచర్ భవిష్యత్తులో పిహెచ్డి పూర్తి చేయాలని , అప్పుడే వారికి విద్యా రంగంలో మనుగడ ఉంటుందని, నిరంతరం తెలుసుకోవడమే టీచర్ యొక్క ప్రధమ కర్తవ్యం అన్నారు.ఈ సందర్భంగా వినీత పండిత్ మాట్లాడుతూ పీహెచ్డీ చేయాలన్న తన కల నెరవేరిందని, అందుకు తన భర్త పవన్



గారు ఎంతో ప్రోత్సహించే వారిని, కుటుంబం నుండి అనేక రకాలుగా సహాయ సహకారాలు అందాయని, ఎన్నో రకాల కష్టాలు ఉన్నప్పటికీ తన శ్రద్ధ పట్టుదల సడలనీయకుండా పీహెచ్డీ పూర్తి చేసుకోగలిగానని, తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా ఇతర టీచింగ్ అధ్యాపకులు పీహెచ్డీ చేయడం కోసం తన సహాయ సహకారాలు కోరినట్లయితే వారికి తమ సలహాలు సూచనలు అందిస్తానని అన్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ , వివిధ విభాగాల అధిపతులు, టీచింగ్ స్టాఫ్ మరియు విద్యార్థులు శ్రీమతి వినిత పండితు ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ ఇంజనీరింగ్ కాలేజ్ వైస్ చైర్మన్ అల్జాపూర్ లక్ష్మీనారాయణ, కార్యదర్శి అల్జాపూర్ దేవేందర్, ప్రిన్సిపల్ ఆర్కే పాండే హెడ్స్ అఫ్ ది డిపార్ట్మెంట్ ,టీచింగ్ స్టాఫ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# వాస్తవ వార్తలకు దర్పణం " షోకాజ్ "



**- సమకాలీన రాజకీయ విశ్లేషణలలో ఎడిటర్ "శరత్" శైలి "ప్రత్యేకం"**
**-షోకాజ్ 10 వ వార్షికోత్సవ ప్రత్యేక సంచికను ఆవిష్కరించిన గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్**
**-నా కుటుంబ సభ్యులు లాంటి పాత్రికేయులకు ఎల్లవేళలా, అన్ని విధాలా అండగా ఉంటా**
**-పత్రికా స్వేచ్ఛను అడ్డుకునే వారిని ఉపేక్షించను**
**-ఎమ్మెల్యే సునీల్ కుమార్**

గూడూరు, అగ్రనేత: " షోకాజ్ " తెలుగు మాస పత్రిక వాస్తవ వార్తలకు "దర్పణం" లా ప్రజా సమస్యలకు అద్దం పడుతోందని తిరుపతి జిల్లా గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ అన్నారు.శుక్రవారం గూడూరు లో సునీల్ కుమార్ షోకాజ్ మంత్లీ మ్యాగజైన్ 10 వ వార్షికోత్సవ ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ దశాబ్ద కాలంగా గూడూరు కేంద్రం గా "షోకాజ్" విలువలతో కూడిన జర్నలిజం తో ఉడతా శరత్ యాదవ్ సంపాదకీయం లో వెలువడుతుండడం సంతోషదాయకం అన్నారు.భవిష్యత్ లో లిషోకాజ్ మీడియా సంస్థ వార్తా ప్రపంచంలో మరింత గుర్తింపుతో పురోభివృద్ధి సాధించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.తమ స్వంత పత్రిక గా భావించే "షోకాజ్" అభివృద్ధి కి సంపూర్ణ సహకారం అందిస్తానన్నారు. పాత్రికేయ మిత్రులకు తన కుటుంబ సభ్యులతో సమానంగా ప్రాధాన్యత ఇస్తానని ఆయన తెలిపారు.ఎల్లవేళలా, అన్ని విధాలా వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.పత్రికా స్వేచ్ఛను హరించేలా అనవసరంగా జర్నలిస్ట్ ల జోలికి వస్తే సహించబోమని అటువంటి బుద్ధిలేని వెదవలకు మాత్రం తగిన బుద్ధి చెబుతానని ఎమ్మెల్యే సునీల్ అన్నారు.జర్నలిస్ట్ లను వేధించే వారిని ఉపేక్షించనని సునీల్ ఉద్ఘాటించారు.ప్రత్యేక సంచిక ఆవిష్కరణ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ ను "షోకాజ్ " ఎడిటర్ ఉడతా శరత్ యాదవ్ ఘనంగా సత్కరించి గౌతమ బుద్ధుని జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమం లో గూడూరు మున్సిపల్ కమీషనర్

వెంకటేశ్వర్లు, వెంకటగిరి సబ్ డీ ఎఫ్ ఓ జ్ఞానప్రకాష్ రావు, తెలుగుదేశం పార్టీ గూడూరు పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాస రావు, జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య, టీడీపీ మైనార్టీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు అబ్దుల్ రహీం, టీడీపీ మండల అధ్యక్షులు కొండూరు వెంకటేశ్వర రాజు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్స్ ప్రతినిధులు షేక్ జమాలుల్లా, మీజూరు మల్లిఖార్జున రావు,ఆత్మకూరు సురేష్, పర్చూరు బాలకృష్ణ గౌడ్,జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు సచిన్, ప్రభుదాస్, బొలిగర్ల వెంకటేశ్వర్లు, కిషోర్ నాయుడు, కృపానిధి, జనార్ధన్, నర్సింహారావు, అనీల్, ప్రభాకర్, మాజీ కౌన్సిలర్ ఇజ్రాయల్ కుమార్, టీడీపీ నాయకులు దువ్వూరు రవీంద్ర రెడ్డి, పిల్లిళ్ల శ్రీనివాసులు, అల్లీ హుసేన్, చంద్రమౌళి, వేముల సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**శ్రీ ఎస్.వెంకటేశ్వర్లు జిల్లా విద్యాశాఖాధికార**

సదాశివపేట అగ్రనేత న్యూస్: సంగారెడ్డి జిల్లాసదాశివపేట మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో ప్రతి శుక్రవారం స్పెషల్ డ్రైవ్ లో భాగంగా నేడు గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ శ్రీ.ఎస్.వెంకటేశ్వర్లు జిల్లా విద్యాశాఖాధికారి స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పలు వార్డులు తిరుగుతూ ఇంటి ముందు గాని ఇంటి చుట్టు గాని, ఎలాంటి పిచ్చి మొక్కలు ఉన్న పరిసరాల శుభ్రం చేసుకోవాలని సూచించారు. ప్రతి ఇంటిలో శుభ్రం చేసిన నీటిని వాడాలని, నిల్వ ఉన్న నీటిని వాడకూడదని సూచించడం జరిగింది. అదేవిధంగా గ్రామంలో పలు అభివృద్ధి పనులను పరిశీలించడం జరిగింది. తదనంతరం ప్రాథమిక పాఠశాల పెద్దాపూర్ ఇంగ్లీష్ మీడియం లో ఎఫ్.ఎల్.ఎన్ లో భాగంగా 5వ తరగతి గణితం విషయాన్ని పరిశీలించారు. విద్యార్థులకు అన్ని



విషయాలను విపులంగా వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ పాపయ్య, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య గోపి నాయక్ సిఆర్పి రాజేశ్వర్, ఉపాధ్యాయులు మరియు గ్రామ యువకులు పాల్గొన్నారు.

# కూకట్ పల్లి లో పర్యటించిన జి హెచ్ ఎమ్ సి మేయర్ గద్వాల విజయలక్ష్మి

కూకట్ పల్లి ఆగస్టు 30 (అగ్రనేత ) కూకట్ పల్లి సర్కిల్ హైదర్ నగర్ డివిజన్ లోని అంబీర్ చెరువు బేబీ పౌండ్ ను జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్, డిప్యూటీ కమీషనర్ కృష్ణయ్య కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాల ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నీటి కొలను వెంటనే శుభ్రపరిచి కొత్తనీటితో నింపాలని, పలు ప్రాంతాల్లో రోడ్లు, వీధి దీపాల ఏర్పాటు, పారిశుధ్యం వంటి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని, పారిశుధ్య నిర్వహణలో అశ్రద్ధ వహించవద్దన్నారు. శోభ యాత్ర జరిగే ప్రాంతాల్లో రహదారులను యుద్ధ ప్రాతిపదికన మ-



రమ్మతులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు , ఉపకమిషనర్లు, ఇంజనీరింగ్, వాటర్ వర్క్స్, ఎలక్ట్రికల్, పారిశుధ్యం, ఎంటమాలజీ విభాగం, మెడికల్ అధికారులు, జిహెచ్ఎంసి అన్ని శాఖల సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# అనాథ పిల్లలకు పదివేల రూపాయల ఫిక్స్ డిపాజిట్ చెక్కు అందజేత: డాక్టర్ మోహన్ నాయక్

అగ్రనేత న్యూస్ ప్రతినిధి నవీన్ : రామాయంపేట మండలం జేమ్ల



తండాలో తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారిన పిల్లలకు పలువురు దాతలు అండగా నిలుస్తున్నారు. దాతలు వారికి ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నారు. ఈరోజు నిజాంపేట మండలానికి చెందిన డాక్టర్ మోహన్ నాయక్ అనాథ పిల్లలకు పదివేల రూపా- యల ఫిక్స్ డిపాజిట్ చేసి బాండ్లను అందజేశారు. వారికి మరిన్ని సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని డాక్టర్ మోహన్ నాయక్ తెలిపారు. కులమతాలతో సంబంధం లేకుండా నిరుపేదలు ఎవ్వరైనా సరే వారికి ఎల్లవేళలా సహాయ సహకారాలను అందిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రామయంపేట బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ గూగుల్ శ్రీనివాస్ నాయక్. రామచంద్రనాయక్. రమేష్ నాయక్. ప్రకాష్ నాయక్. ధనరాజ్ నాయక్. తదితరులు పాల్గొన్నారు.

# బాల నగర్ డీసీపీ కార్యాలయంలో మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి మీడియా సమావేశం.

కుత్బుల్లాపూర్ అగ్రనేత న్యూస్ ప్రతినిధి దుర్గారావు:జీడిమెట్ల పోలీస్




స్టేషన్ పరిధి గాజుల రామారం లో జరిగిన కాల్పుల ఘటన లోని నిందితులను మీడియా ముందు ప్రవేశ పెట్టిన పోలీసులు. ఈ నెల 27 తారీఖు అర్ధరాత్రి గాజుల రామరం %హచీ% బార్ సమీపంలో జరిగిన గొడవ లో ముఖ్య నిందుతుడు నరేష్ ఆదేశాలతో కాల్పులు జరిపిన అనుచరుడు శివ నరేష్ తో పాటు మరో 14 మంది(మొత్తం 15మంది) నిందితులను పట్టుకున్నమని, వారి వద్ద నుండి ఒక ఇల్లీగల్ దేశీయ తుపాకీ,87 రౌండ్ల బుల్లెట్లు , 3కార్లు,ఒక ద్వి చక్ర వాహనం స్వాధీన పరుచుకున్నామని తెలిపారు. నరేష్ అనే వ్యక్తి పై దుండిగల్ పోలీస్ స్టేషన్ లో 4,సంగారెడ్డి పోలీస్ స్టేషన్ లో 1, ఇంకా కొద్దిగా నేర చరిత్ర ఉందని తెలిపారు పోలీసులు. నిందుతుడు నరేష్ ను పట్టుకున్నాక...పలు ల్యాండ్ సెటిల్మెంట్ ల లో నిందితుడు సూత్ర దారిగా ఉండి, భయభ్రాంతులకు గురి చేశాడని మరి కొందరు బాదితులు పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నారని తెలిపారు. గాజుల రమారం దగ్గర జరిగిన కాల్పుల ఘటన లో 2రౌండ్లు కాల్పులు జరిపారని, అతనికి సహకరించిన వారిని కూడా అదుపులోకి తీసుకుని విచారించగా నెల రోజుల క్రితం బీహార్ నుండి దొంగతనంగా తుపాకీ తో పాటు 100బుల్లెట్లు కొనుగోలు చేశారని తెలిపారు. ఇతని పై రౌడి షీట్ తో పాటు, వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశామని, రిమాండ్ కు తరలించామని తెలిపారు పోలీసులు. బైట్:కోటి రెడ్డి.మేడ్చల్ జోన్ డీసీపీ.

# 4వ వార్డు లబ్ధి దారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

మేడ్చల్ అగ్రనేత :మేడ్చల్ మున్సిపాలిటీ 4వ వార్డుకు చెందిన నలుగురు లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని స్థానిక కౌన్సిలర్ తుడుం గణేష్ తెలిపారు. శుక్రవారం మేడ్చల్ మండల పరిషత్ కార్యాలయంలో ఉమ్మడి మేడ్చల్ మండలంలోని లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్, మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ తుడుం గణేష్ మాట్లాడుతూ మేడ్చల్ మున్సిపాలిటీ 4వ వార్డుకు చెందిన నలుగురు లబ్ధిదారులు బండమీది అనసూయ, తాళ్ల కృష్ణవేణి వేముల పద్మ, దగ్గు సబిత లకు కళ్యాణ లక్ష్మీ చెక్కులను అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదవ్, మేడ్చల్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భాస్కర్ యాదవ్, కౌన్సిలర్ ఉమా నాగరాజు, కోఆప్షన్ సభ్యులు అలీ, నవీన్ రెడ్డి, నాయక్కు సందీప్ గౌడ్ తదితరులు



పాల్గొన్నారు.

# దళితుల పేదలపై సత్వరమే స్పందించండి ఎస్సీ ఎస్టి,కమిషన్ చైర్మన్.

సంగారెడ్డి అగ్రనేత న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.. దళితుల ఫిర్యాదు పై అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ఎస్ సి. ఎస్టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు కలెక్టర్, అధికారులు వసతి గృహాలు, గురుకులాల్లో సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని తెలిపారు. అలాగే ఎస్సీ ఎస్టీ కేసులను ఫిర్యాదులు నువ్వు పెండింగ్లో ఉన్నటువంటి వాటిని తక్షణమే పరిష్కారం చేయాలని ఆయన గురుకులాల్లో కలెక్టర్లు ఒకరోజు వారంలో నిద్ర చేయాలని అధికారులకు సూచించారు. వార్డెన్లు కూడా గురుకులాల్లోనే ఉండాలని లేనిచో వారికి తగిన చర్య తీసుకోవాలని తెలిపారు. గురుకులాలను గాలికి వదిలేస్తే ఎస్సీ ఎస్టీ గురుకులాల్లో భోజనం ఎలా ఉంటుందో తెలుసుకొని విద్యార్థులతో సహ భోజనాలు చేసి అక్కడే నిద్ర చేయాలని సమావేశంలో తెలిపారు. ఈ




సమావేశంలో కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఎస్పీ రూపేష్ పాల్గొన్నారు.

# పేదల జోలికొస్తే ఊరుకునే ప్రసక్తే లేదు ఎమ్మెల్యే కృష్ణారావు



కూకట్ పల్లి ఆగస్టు 30 (అగ్రనేత ) : కూకట్ పల్లి నియోజకవర్గంలోని అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సభిహా గౌసుద్దీన్ తో కలిసి హైడ్రా నోటీసులు ఇచ్చిన కుటుంబాలను ఎమ్మెల్యే కృష్ణారావు కలిశారు. స్థానికులు ఎన్నో ఏళ్లుగా నివాసాలు ఉంటూ జీవనం గడుపుకుంటున్న తమకు నోటీసులు అందజేశారని అందజేశారు అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో రాజీవ్ గాంధీ నగర్ కాలనీ ఏర్పాటు జరిగిందని అదే సమయంలో సబ్దర్ నగర్ , పద్మావతి నగర్ ప్రాంతాలలో ఇండ్లు కట్టుకొని నివాసాలు ఉండేవారని తెలిపారు అప్పటినుంచి కూలీలకు వెళ్లి కష్టం చేసుకుని జీవిస్తున్న నిరుపేద కుటుంబాలు జీవనం గడిపే ప్రాంతాలైన ఈ కాలనీలలో కొంతమంది రిజిస్ట్రేషన్లు చేసుకున్న ఇండ్లకు సైతం హైడ్రాధికారులు నోటీసులు జారీ చేయడం బాధాకరమైన విషయమని తెలిపారు. హైడ్రా అధికారులకు బడా బాబులు చెరువులు కుంటలు కబ్జాలు చేసి భవంతులు నిర్మించుకుంటే వాటిని కూలగొట్టడం మర్చిపోయి పేదవారు నివసించే ప్రాంతాలలో కూల్చివేతలు చేపట్టడం సరికాదన్నారు . కొంతమంది రాజకీయ నాయకులు నాయకులు, పార్టీ లీడర్లతో ఫోటోలు దిగి స్థానికంగా భవనం దగ్గర లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని అలాంటి వారి పైన చర్యలు తీసుకోవాలని కోరారు.ఎట్టి పరిస్థితుల్లోనూ నిరుపేదలు నివసించే ప్రాంతాలలో హైడ్రా అధికారులు నోటీసులు ఇచ్చి ప్రజలను నిద్ర లేకుండా భయ- భ్రాంతులకు గురి చేయడం సరైనది కాదని ఇలాంటి చర్యలకు పాల్పడితే పేద ప్రజలు తిరగబడతారని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు.

# భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

**ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రఘువీరా రెడ్డి**

శివ్వంపేట అగ్రనేత న్యూస్: ఈరోజు శివ్వంపేట మండలంలోని



చండి ఫంక్షన్ హాల్లో భారతీయ జనతా పార్టీ శివ్వంపేట సభ్యత్వ నమోదు కార్యక్రమం 2024 కార్యశాల నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రఘువీరా రెడ్డి, రావడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ శివ్వంపేట మండలంలో అత్యధిక స్థాయిలో సభ్యత్వ నమోదు కార్యక్రమం జరగాలని తెలియజేశారు. అలాగే రేపు జరగబోయేటటువంటి స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయకేతనం ఎగురవే- యాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పెద్దపులి రవి, మండల ప్రధాన కార్యదర్శిలు అశోక్ సాదుల, సుదర్శన్, సీనియర్ నాయకులు కొండల్ రావు, మండల ఉపాధ్యక్షులు వినోద్ కుమార్, వెంకట్ రెడ్డి, నాగేందర్ రెడ్డి, జిల్లా ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు ఎరుకలు బిక్షపతి, మాజీ సర్పంచ్ గోప్యా నాయక్, కుమార్ గౌడ్, యువ మోర్చా అధ్యక్షులు భాస్కర్, ఎస్టి మోర్చ అధ్యక్షులు భాస్కర్ నాయక్, వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# వాలీ బాల్ పోటీల్లో విజేతగ నిలిచిన కిష్టాపూర్ టీం



**గెలుపొందిన టీంకు అభినందనలు తెలిపిన కౌన్సిలర్ తుడుం గణేష్**

మేడ్చల్ అగ్రనేత : యువత చెడు అలవాట్లవైపు చూడకుండా సమాజానికి ఉపయోగపడే విధంగా ముందుకు సాగాలని కౌన్సిలర్ తుడుం గణేష్ సూచించారు. మేడ్చల్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ క్రీడా పోటీల్లో మేడ్చల్ మున్సిపాలిటీ 4వ వార్డుకు చెందిన కిష్టాపూర్ టీం విజేతగ నిలిచింది. విజేతగ నిలిచిన కిష్టాపూర్ టీం ను కౌన్సిలర్ తుడుం గణేష్ అభినందించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ తుడుం గణేష్ మాట్లాడుతూ పోలీసులకు, యువతకు మధ్య సత్సంబంధాలు పెంచేందుకు, యువకుల మధ్య స్నేహపూరిత వాతావరణం నెకొల్పేందుకు మేడ్చల్ డీసీపీ కోటి రెడ్డి అధ్యక్షతన, మేడ్చల్ పోలీసు ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు నిర్వహించడం గొప్ప విషయమన్నారు. ఈ వాలీబాల్ పోటీలు నిర్వహించిన మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి, ఏసీపీ శ్రీనివాస్, మేడ్చల్ సీఐ సత్యనారాయణలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన టీంలతో పాటు గెలుపొందిన కిష్టాపూర్ టీంకు అభినందనలు తెలియజేస్తునానన్నారు. యువత తమ ఎదుగుదలపై దృష్టి సారించుకుంటూనే అప్పుడప్పుడు క్రీడల వైపు కూడా దృష్టి పెట్టాలన్నారు.

# ఫామ్ హౌస్ లో ఉండే కెసిఆర్ ప్రజల్లోకి ఎందుకు జగ్గారెడ్డి



సంగారెడ్డి అగ్రనేత న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలో ఉన్న ఇప్పుడు ఈనాడు కూడా ప్రజల్లోకి రాణి వ్యక్తి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఏనాడు ప్రజలకు కలవలేని కెసిఆర్ ఇప్పుడు ఎందుకని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు. ఏనాడూ కూడా ప్రజలను కలవలేని కెసిఆర్ ఇప్పుడు ఎందుకని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి విమర్శించారు. గాంధీభవన్లో శుక్రవారం నిర్వహించిన లీటర్ల సమావేశంలో మాట్లాడారు. తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో ఉన్న కేసీఆర్ సచివాలయంలో ఎన్ని రోజులు ఉన్నారో, 9 నెలల పాలనలో రేవంత్ రెడ్డి ఎన్ని రోజులు సచివాలయంలో ఉన్నారో తెలుసుకుందామని ప్రశ్నించారు. సీఎం హోదాలో ఉన్నప్పుడే పాముల పండుకొని సీఎం కూడా పోయినప్పుడు ప్రతిపక్షంలో ఉండి ప్రజల్లోకి వచ్చి ఏం చేస్తారని సూటి ప్రశ్న వేశాడు. అధికారం పోయినందువల్ల కెసిఆర్ కు ఏం చేయాలో అర్థం కాక ఉక్కిరిబిక్కిరి అయిపోయి ప్రజల్లోకి వస్తున్నారని ఆయన తెలిపారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు క్షేత్రస్థాయి పర్యటన

అగ్రనేత న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు : మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కంప్యూటర్ సైన్స్ విద్యార్థుల క్షేత్ర పర్యటన ప్రభుత్వ




డిగ్రీ కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగం ఆద్వర్యంలో శుక్రవారం స్థానిక ఆయిల్ ఫిల్లింగ్ స్టేషన్ లో క్షేత్ర పర్యటనకు వెళ్లారు. అక్కడ రిటైల్ అవుట్లెట్ ఆటో మేషన్ సిస్టమ్ %ూూా జు-ాా% సాంకేతికత సహాయంతో నిర్వహించబడుతున్న %ూుూా% మోనిటరింగ్ సిస్టమ్ ను పరిశీలించారు. ఈ సాంకేతికత ద్వారా ఆయిల్ ఫిల్లింగ్ స్టేషన్ లో ఇందనం నిల్వ, డెనిసిటీ రోజు వారి క్రయ, విక్రయాల వివరాలు మొదలైన అంశాల నిర్వహణ కేంద్రీకృత వ్యవస్థ ద్వారా నిర్వహించబడుతున్నాయి. ఈ సంధర్భంగా ఆయిల్ ఫిల్లింగ్ స్టేషన్ లో ఉపయోగిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం, దాని పనితీరు, సామర్థ్యం, కచ్చితత్వం, నిర్వహణ వ్యయం మరియు ఇతర అంశాలను నిర్వహకులను అడిగి తెలుసుకున్నారు. ఇటువంటి పర్యటనల ద్వారా విద్యార్థులకు ప్రత్యక్ష జ్ఞానంతోపాటు ఇతర రంగాలలో ఈ సాంకేతిక పరిజ్ఞానం ఆములు చేయడానికి గల అవకాశాలను పరిశీలించే అవగాహన కలుగుతుంది అని కంప్యూటర్ సైన్స్ విభాగం అధిపతి డా. తిరుమల రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో యు. కాశీవిశ్వనాథ్, బి. చంద్ర శేఖర్, యం. నరేష్ గౌడ్, బి. నిదర్శిని మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8,S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.co